మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 80 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

నీట్ కుంభకోణపై సుప్రీం పర్యవేక్షణలో దర్యాప్తు

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే డిమాండ్

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
నీట్ కుంభకోణంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని కాంగ్రెస్ గురువారం మరోసారి డిమాండ్ చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) డైరెక్టర్ జనరల్‌ని తొలగించాలని పునరుద్ఘాటించింది. ఈ అంశంపై దేశ ప్రజల్లో ఉన్న ఆగ్రహం పార్లమెంటులో కూడా ప్రతిధ్వని స్తుందని కాంగ్రెస్ హెచ్చరించింది. నీట్ పరీక్ష వివాదంపై విచారణ చేపట్టాలన్న

మిగతా 2లో..

కాశ్మీర్‌లో ఉగ్రదాడులపై కేంద్రం సీరియస్

భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ సమీక్ష

ఉగ్రమూకలను ఏరేయాలని ఆదేశం

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
జమ్ముకశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. అక్కడి భద్రతపై సమీక్ష జరిపారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు అవసరమైన సామర్థ్యాన్ని మరింతగా పెంచుకోవాలని అధికారులకు సూచించారు. గత నాలుగు రోజులుగా జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడులు జరుగు తున్నాయి. భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు ముష్కరులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. పాకిస్థాన్‌కి చెందిన ఉగ్రవాదులే ఈ దాడులకు తెగబడుతున్నట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కొందరి ఊహా చిత్రాలనూ విడుదల చేశారు. ఈ క్రమంలోనే మోదీ అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ భేటీలో అజిత్ దోవల్ మోదీ అక్కడి స్థితిగతులూ పూర్తి స్థాయిలో వివరించారు. సాయుధ బలగాలు ఈ దాడులను ఎదుర్కొనేందుకు ఎలాంటి చర్యలు చేపడుతుందో కూడా తెలిపారు. ఈ మేరకు మోదీ కొన్ని సూచనలు చేశారు. అవసరమైనతే భారీ మొత్తంలో సాయుధ బలగాలను

మిగతా 2లో..

కాళేశ్వరంపై విచారణవేగవంతం

హరీష్ రావుకు నోటీసులు ఇచ్చే ప్రతిపాదన



హైదరాబాద్, (ప్రజా మంటలు):
కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బ్యారేజీల నిర్మాణంపై విచారణ ఊపందుకుంది. ఏజెన్సీలను అఫిడవిట్ ఫైల్ చేయమని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్ స్పష్టం చేశారు. ఆ అఫిడవిట్లపై విచారణ కొనసాగుతోందని వివరించారు. టెక్నికల్ అంశాలు సిద్ధమైన తర్వాత ప్రజా ప్రతినిధులకు నోటీసులు ఇస్తామని పేర్కొన్నారు. ఆ తర్వాత భారీ నీటిపారుదల శాఖా మంత్రి, ముఖ్యమంత్రిని విచారణకు పిలుస్తామని వెల్లడించారు. జూలై రెండో వారం లేదంటే ఆ తర్వాత విచారణకు పిలుస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావుకు త్వరలో నోటీసులు అందే అవకాశం ఉంది. ఆ తర్వాత కేసీఆర్‌కు ఇస్తారని తెలుస్తోంది. అంతకుముందు కాళేశ్వరం కమిషన్‌ను హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజనీర్లు కలిశారు. మధ్యంతర నివేదిక రెండు వారాల్లో సమర్పించాలని నిపుణులకు కమిషన్ స్పష్టం చేసింది. పూర్తిస్థాయి నివేదిక వీలయినంత త్వరగా అందజేయాలని రెండు కమిటీల ఇంజనీర్లకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో అఫిడవిట్ ÷ల్ చేయాలని నిపుణుల కమిటీలకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. త్వరలో మరోసారి ఫీల్డ్ విజిట్ చేస్తామని

మిగతా 2లో..

టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 ఫలితాలు విడుదల

హైదరాబాద్, (ప్రజా మంటలు):
టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 ఫలితాలు గురువారం విడుదల అయ్యాయి. మధ్యాహ్నం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, ఓయూ ఇంచార్జి వీసీ దాన కిశోర్ కలిసి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలలను వెబ్‌సైట్ లింక్÷-లో అందుబాటులో ఉంచారు. లాసెట్, పీజీఎల్‌సెట్‌కు కలిపి 20,268 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 29,258 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాసెట్ ఫలితాల్లో 72.66 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. జూన్ 3వ తేదీన టీఎస్ లాసెట్ పరీక్షలను నిర్వహించారు. ఉదయం 9 నుంచి 10.30 వరకు మొదటి సెషన్ జరిగింది. ఇక మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు రెండో సెషన్, సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు మూడో సెషన్ పరీక్షను నిర్వహించారు.

కొండగల్‌కు మహర్దశ

గురుకులాలకు రూ.73.45 కోట్లు మంజూరు

హైదరాబాద్, (ప్రజా మంటలు):
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో బీసీ గురుకుల విద్యా సంస్థల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.73.45 కోట్లు మంజూరు చేసింది. కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధిలో బీసీ గురుకుల జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ.25 కోట్లు, బీసీ గురుకుల పాఠశాల కోసం రూ.23.45 కోట్లు, బొమ్మరసిపేట మండలం బురాన్‌పేటలో బీసీ బాలికల గురుకుల పాఠశాల, కాలేజీ నిర్మాణానికి మరో రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

స్వయం సమృద్ధి సాధించేలా కృషి

బాధ్యతలు స్వీకరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. విదేశాలపై ఆధారపడే రోజులు పోయేలా చూస్తామని అన్నారు. మోదీ హయాంలో కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. దిల్లీలో గురువారం ఆయన కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మనం ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నాం. రానున్న రోజుల్లో దిగుమతి తగ్గించి దేశీయంగా ఉత్పత్తి పెంచుతాం. ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తాం. బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖల అధికారులు ఒక బృందంగా నిబద్ధతతో పనిచేస్తాం కిషన్‌రెడ్డి చెప్పారు. బొగ్గు, గనుల శాఖ మంత్రి తనకు ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు అప్పగించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దేశంలో విద్యుత్ లేకుండా, ఏ పని కూడా కాదని.. విద్యుత్ కోతల కారణంతో అనేక మంది రైతులు దేశంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మోదీ వచ్చిన తర్వాత విద్యుత్ కష్టాలు లేవన్నారు. పవర్ మినిస్ట్రీ, రైల్వే మినిస్ట్రీ, పర్యావరణ శాఖలకు, బొగ్గు గనుల శాఖకు అనుబంధం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. అన్ని మంత్రిత్వ శాఖలను కలుపుకొని ముందుకు

మిగతా 2లో..

నామినేటెడ్ పదవులపై ఆశ

త్వరలోనే భర్తీ అంటూ వార్తలతో పైరవీలు



హైదరాబాద్, (ప్రజా మంటలు):
పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియడంతో నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. వరుసగా ఎన్నికల్లో శ్రమించిన నాయకులు, కార్యకర్తలు ఈ పదవుల కోసం కొన్నాళ్లుగా వేచిచూస్తున్నారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఆలయాల కమిటీ చైర్మన్ల పదవుల కోసం ముందస్తుగా నేతల వద్ద పైరవీలు వేసేస్తున్నారు. పదవుల కోసం ఎమ్మెల్యేలు, కీలక నేతల చుట్టూ చక్కర్లు కొడుతు, హామీలు తీసుకుంటున్నారు.పదేళ్ల తర్వాత రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల ఆశలు పెరిగిపోయాయి. లోక్ సభ ఎన్నికలు ముగియడంతో త్వరలోనే భారీ సంఖ్యలో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తారన్న ఊహాగానాలతో నాయకులు, కార్యకర్తలో జోష్ పెరిగింది. జిల్లాలో అసెంబ్లీ, ఎమ్మెల్సీ బై పోల్, ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నేతలు స్థానిక సంస్థల్లో పోటీ చేయడంతో పాటు నామినేటెడ్ పదవుల

మిగతా 2లో..

ప్రజా నాడి

తెలంగాణలో పెద్దలందరికీ వైద్య పరీక్షలు

కార్యాచరణకు సిద్ధం అవుతున్న ప్రభుత్వం

హైదరాబాద్, (ప్రజా మంటలు):
ఎన్నికల ప్రక్రియ ముగియడంతో ఇక పాలనపై సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇచ్చిన హామీల అమలు, కార్యక్రమాలపై దృష్టి పెడుతున్నారు. ఒక్కో కార్యక్రమాన్ని పట్టాలకు ఎక్కించడం ద్వారా తెలంగాణలో ఆదర్శ పాలనకు తెరతీసే ప్రయత్నంలో

మిగతా 2లో..

భద్రతా సలహాదారుగా అజిత్ దభోల్

మరోమారు నియామకానికి ప్రధాని మోడీ ఆమోదం

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో నూతన సర్కారు కొలువు దీరింది. ఈ క్రమంలోనే దేశ భద్రత అంశానికి సంబంధించి కీలకమైన నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రత సలహాదారుగా విశ్రాంత ఐపీఎస్ అధికారి అజిత్ దభోల్ ను మరోసారి నియమించింది. 'ఎన్ఎస్ఏ'గా ఆయన నియామకానికి క్యాబినెట్

రాష్ట్రంలో మహిళాశక్తి క్యాంటీన్లు

ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష - ఇతర రాష్ట్రాల క్యాంటీన్ల పనితీరుపై ఆరా

హైదరాబాద్, (ప్రజా మంటలు):
సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 'మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్'లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటుపై గురువారం సచివాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా చేపట్టారు. సమావేశానికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఆరోగ్య శాఖ కమీషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ హనుమంత రావు, టూరిజం శాఖ డైరెక్టర్ నిఖిల, టూరిజం కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు, తదితరులు హాజరయ్యారు.ఈ సంద ర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాల యాలు, బస్ స్టాండ్‌లు పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్ లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే,'అన్న' క్యాంటీన్ల

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

నీట్ కుంభకోణపై సుప్రీం పర్యవేక్షణలో దర్యాప్తు

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే డిమాండ్

దేశవ్యాప్త డిమాండ్‌పై మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధ్యతా రాహిత్యం మరియు అవివేకమని మండిపడింది. గ్రేస్ మార్కులు ఒక్కటే సమస్య కాదని, నీట్ పరీక్షల్లో రిగ్గింగ్ జరిగిందని, ప్రశ్నాపత్రం లీకైందని, అవినీతి జరిగిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వ చర్యల కారణంగా 24 లక్షల మంది నీట్ అభ్యర్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా మోడీ ప్రభుత్వం రిగ్గింగ్, పేపర్ లీక్‌లతో కోట్లాది మంది యువకుల భవిష్యత్తును నాశనం చేసిందని మండిపడ్డారు. ఎగ్జామ్ సెంటర్, కోచింగ్ సెంటర్‌ల మధ్య సంబంధం ఏర్పడిందని, దీంతో నగదు చెల్లించు, ప్రశ్నాపత్రం తీసుకో అనే గేమ్ ఆడుతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం తన చర్యల పరిణామాలను ఎన్‌టిఎ భుజాలపై పడేసి, బాధ్యతల నుండి తప్పించుకోలేదని అన్నారు. నీట్ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు జరపాలని ఉద్ఘాటించారు. ఒకవేళ సిబిఐ విచారణకు మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేకపోతే , సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయమైన విచారణ జరిపించాలన్న కాంగ్రెస్ డిమాండ్‌కు కట్టుబడి ఉండాలని ఖర్గే పునరుద్ఘాటించారు.

నామినేటెడ్ పదవులపై ఆశ

త్వరలోనే భర్తీ అంటూ వార్తలతో పైరవీలు

కోసం ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు, గ్రంథాలయ, దేవాలయాల చైర్మన్లు పోస్టులపై హస్తం పార్టీ నేతలు కన్నేశారు. ఇప్పటికే లోక్ సభ ఎన్నికల ముందు రాష్ట్రస్థాయిలో పలువురు సీనియర్ నేతలకు పదవులు వరించాయి. దీంతో ఈ దఫా తమకు అవకాశం దక్కుతుందని ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రస్థాయితో పాటు జిల్లా స్థాయిలోని నామినేటెడ్ పదవుల కోసం నేతల్లో విపరీతమైన డిమాండ్ నెలకొంది. పార్టీ ప్రభుత్వంలోకి తీసుకువచ్చేందుకు ఎన్నికల్లో కీలక భూమిక పోషించిన నాయకులు ఈ నామినేటెడ్ పోస్టులపై గురిపెట్టారు. కొంతమంది స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతుండగా.. మిగిలిన వారు నామినేటెడ్ పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. పదేళ్ల పాటు ప్రతిపక్షానికి పరిమితం కావడంతో ఏదో ఒక రూపంలో ఇప్పుడు కచ్చితంగా అవకాశం పొందాల్సిందేనని భావిస్తున్నారు.

రాష్ట్రంలో మహిళాశక్తి క్యాంటీన్లు

పేరుతో కేరళలో, దీదీకా రసోయ్ అనే పేరుతో బెంగాల్‌లో నడుస్తున్న క్యాంటీన్‌ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్‌ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు వివరించారు. ఈ క్యాంటీన్‌ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.

తెలంగాణలో పెద్దలందరికీ వైద్య పరీక్షలు

ఉన్నారు. గత పదేళ్లో విధ్వంసం అయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేపట్టారు. విద్య,వైద్య రంగాలను ఆదర్శంగా తీర్చిదిద్దే సంకల్పంతో కార్యాచరణకు సిద్ధం అవుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో పెద్దలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సిద్ధం అవుతోంది. పెరుగుతున్న జీవనశైలి వ్యాధులను అరికట్టేలా పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ కోసం 10 మొబైల్ ల్యాబ్స్ సిద్ధం చేసినట్లు చెప్పారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టనుండగా.. కేంద్రం నుంచి 60 శాతం నిధులు సమకూరనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చనుంది. గ్రామీణ స్థాయి నుంచి ప్రజలకు ముందస్తు పరీక్షలు నిర్వహించడం ద్వారా సకాలంలో చికిత్స అందించే వీలుంటుందని అధికారులు పేర్కొంటున్నారు. అధ్యయనాల ప్రకారం తెలంగాణలో గత 20 ఏళ్లలో హృద్రోగాలు, క్యాన్సర్, మధుమేహం, బీపీ వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నట్లు తేలింది. దాదాపు 60 శాతం వ్యాధులు ధూమపానం, మద్యపానం, జంక్ ఫుడ్స్ వల్లే వస్తున్నాయని అంచనా వేస్తున్నారు. అయితే, రొమ్ము క్యాన్సర్ వంటి తీవ్ర వ్యాధుల విషయంలో ఒక శాతంలోపే మహిళలు ముందస్తు పరీక్షలు చేయించుకుంటున్నారని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఇది వంద శాతం వరకూ ఉంటోంది. ప్రజలందరికీ ముందస్తు పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆయా వ్యాధులను నిర్ధారించి సకాలంలో వైద్య చికిత్సలు అందించడానికి వీలు కలుగుతుందని ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇదే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది ఊరూరా తిరుగుతూ 26 – 70 ఏళ్ల వయసున్న అందరికీ డిజిటల్ మయోగ్రామ్, పాప్‌స్మెర్, ఈసీజీ, ఈ2డీ ఏకో సహా ఇతర అన్ని బ్లడ్ టెస్టులు నిర్వహిస్తారు. దీనికి అనుగుణంగా ఏర్పాటు చేసిన మొబైల్ ల్యాబ్స్‌లో వైద్యులతో పాటు నర్సులు, ఇతర టెక్నీషియన్లు అందుబాటులో ఉంటారు. ప్రధానంగా మహిళల్లో రొమ్ము, గర్భాశయ ముఖద్వార, నోటి క్యాన్సర్లు, మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులకు సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. పురుషుల్లో నోటి క్యాన్సర్‌తో పాటు షుగర్, బీపీ, గుండె వ్యాధులపై పరీక్షలు నిర్వహించి అవసరాన్ని బట్టి హైదరాబాద్ ఎంఎన్‌జే ప్రభుత్వ క్యాన్సర్ ఆస్పత్రికి తరలిస్తారు. అక్కడ బయాప్సీ వంటి తదుపరి పరీక్షలతో వ్యాధి ఉందో లేదో నిర్ధారిస్తారు. ఒకవేళ షుగర్, బీపీ వంటి సమస్యలుంటే బాధితులకు ఉచితంగా మందులు అందిస్తారు. వారి వారి గ్రామాలకు సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు వారిని అనుసంధానం చేసి అక్కడి నుంచి ప్రతి నెలా మెడిసిన్స్ తీసుకునేలా చర్యలు చేపట్టనున్నారు. ఒకవేళ బాధితులు ఎవరైనా ఆస్పత్రికి రాలేని స్థితిలో ఉంటే వారి ఇళ్ల వద్దకే ఆరోగ్య సిబ్బంది మందులు సరఫరా చేసేలా చూస్తారు.

కాళేశ్వరంపై విచారణవేగవంతం

జస్టిస్ చంద్ర ఘోష్ వివరించారు. ఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరిని బహిరంగ విచారణలో భాగస్వామ్యం చేస్తామని కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్ర ఘోష్ స్పష్టం చేశారు. విజిలెన్స్ రిపోర్ట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కమిషన్ ఇప్పటికే కోరింది. విజిలెన్స్ రిపోర్ట్ అందకపోవడంతో మరోసారి ప్రభుత్వానికి లేఖ రాయనుంది. బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై టెక్నికల్ అంశాలు పూర్తయిన తర్వాత ఆర్థికపర అంశాల మీద కమిషన్ దృష్టిసారించే అవకాశం ఉంది.

కాళేశ్వరం విచారణ కమిషన్ ముందుకు ఇంజనీర్లు

హైడ్రాలజీ ఇంజనీరింగ్ కమిటీ నిపుణులు

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగుబాటు, పియర్స్, గేట్లు దెబ్బతినడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీలు సహా పలు సమస్యలపై విచారణ కొనసాగుతోంది. విచారణలో భాగంగా జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ కమిషన్ను హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజినీర్లు కలిశారు. ఈ మేరకు రెండు వారాల లోపు మధ్యంతర నివేదిక, సాధ్యమైనంత త్వరగా పూర్తిస్థాయి నివేదికను అందించాలని రెండు కమిటీల ఇంజినీర్లను కమిషన్ ఆదేశించింది. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో అఫిడవిట్ ÷ల్ చేయాలని నిపుణుల కమిటీలకు ఆయన సూచించారు. జూన్ 14న మరి కొంతమంది అధికారులు, ఇతర వ్యక్తులు విచారణకు హాజరు కావాలని కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ ఆదేశించారు. త్వరలోనే ఆయన మరోసారి సదన్ ఫీల్డ్ విజిట్ చేయనున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణకు సిద్ధమవుతోంది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరినీ బహిరంగ విచారణలో భాగస్వామ్యం చేయనున్నారు. విజిలెన్స్ రిపోర్టు ఇవ్వాలంటూ కమిషన్ ప్రభుత్వాన్ని గతంలో ఆదేశించినప్పటికీ ఇంతవరకూ రిపోర్టు కమిషన్‌కు అందలేదు. దీంతో విజిలెన్స్ రిపోర్టు కోసం మరోసారి ప్రభుత్వం, విజిలెన్స్ శాఖకి లేఖ రాయనున్నట్లు తెలుస్తోంది. టెక్నికల్ అంశాలు పూర్తయిన తర్వాత ఆర్థికపరమైన అంశాల మీద దృష్టి పెట్టనున్నట్లు సమాచారం.

కాశ్మీర్‌లో ఉగ్రదాడులపై కేంద్రం సీరియస్

మొహరించి ఉగ్రవాదుల్ని ఏరి వేయాలని ఆదేశించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. దీనిపైనే మోదీ అమిత్ షాతో కూడా మాట్లాడారు. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతోనూ ప్రధాని మోదీ మాట్లాడారు. స్థానిక అధికార యంత్రాంగం ఉగ్రదాడులను అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు చేపడుతోందో అడిగి తెలుసుకున్నారు. దొడ జిల్లాలో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఓ సైనికుడు గాయపడ్డాడు. దొడ జిల్లాలో ఇలా దాడి జరగడం రెండోసారి. నాలుగు రోజుల్లో నాలుగు సార్లు జమ్ముకశ్మీర్‌లో కాల్పుల మోత మోగింది. జూన్ 9వ తేదీన రేసీ జిల్లాలో ఓ బస్సుపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ ఘటనలో 9 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఆ తరవాత భద్రతా బలగాలు ఉగ్రవేట మొదలు పెట్టాయి. కథువా జిల్లాలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే ఎన్‌కౌంటర్ జరిగింది. దొడలో ఎత్తైన పర్వతాల్లో నలుగురు ఉగ్రవాదులు నక్కి ఉన్నారు. అక్కడి వరకూ వెళ్లి వాళ్లను మట్టుబెట్టడం సవాల్‌గా మారుతోంది. చత్తర్‌గల్లా వద్ద వాళ్ల కోసం గాలిస్తుండగా ఉన్నట్టుండి భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు ఉగ్రవాదులు. ఈ ఘటనలో రాష్ట్రీయ రైఫిల్స్‌కి చెందిన ఐదుగురు సైనికులతో పాటు ఓ సీనియర్ పోలీస్ అధికారి గాయపడ్డారు.

దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

వెళ్తామని కిషన్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో మనకు కావాల్సిన బొగ్గును మనం ఉత్పత్తి చేసుకుంటామని వెల్లడించారు. ఉపాధి అవకాశాలు పెంచడంపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు అందరం పని చేయాలన్నారు. ప్రధాని మోదీ దేశ ఆకాంక్షలు కోసం ముందుకు వెళుతున్న ఆయనతో పాటు అందరూ నడవాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని హోంశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

భద్రతా సలహాదారుగా అజిత్ దభోల్

నియామకాల కమిటీ ఆమోద ముద్ర వేసింది. దీంతోపాటు విశ్రాంత ఐఏఎస్ అధికారి పీకే మిశ్రాను ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి పదవిలో కొనసాగిస్తూ.. అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. జూన్ 10 నుంచి మొదలుకొని ప్రధాని మోదీ పదవీకాలం పూర్తయ్యేవరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేవరకు డోభాల్ ఎన్ఎస్ఏగా ఉంటారని సిబ్బంది వ్యవహారాలశాఖ పేర్కొంది. పదవీకాలంలో ఆయనకు క్యాబినెట్ మంత్రి హోదాను కేటాయిస్తారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే తొలిసారి అధికారంలో వచ్చిన సమయంలో 2014 మే 30న అజిత్ దభోల్ తొలిసారి ఎన్ఎస్ఏగా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేశారు. ఉమ్మడి ఉత్తరప్రదేశ్‌లో 1945లో జన్మించారు. 1968 బ్యాచ్కేరళ కేడర్ ఐపీఎస్ అధికారిగా వృత్తిజీవితం మొదలుపెట్టి.. 2005లో ఐబీ డైరెక్టర్‌గా పదవీవిరమణ పొందారు. 2014లో మోదీ ప్రభుత్వంలో అయిదో జాతీయ భద్రత సలహాదారుగా నియమితులయ్యారు. 2016లో పీఓకేలో భారత్ జరిపిన లక్షిత దాడులు, 2019లో బాలాకోట్ వైమానిక దాడుల్లో కీలకంగా వ్యవహరించారు. డోక్లాం విషయంలో చైనాతో పరిస్థితులను చక్కబెట్టడంలో కృషి చేశారు.

ఎంసిఆర్ హెచ్ఆర్‌డిలో క్యాంప్ కార్యాలయం

సిఎం రేవంత్ అనుమతితో కొత్త భవన నిర్మాణం

హైదరాబాద్, (ప్రజా మంటలు):

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో అధునాతన వసతులతో సీఎం క్యాంప్ ఆఫీసు సిద్ధమవుతోంది. కమాండ్ కంట్రోల్‌లో తొలుత క్యాంప్ ఆఫీస్ చేద్దామనుకున్నా వద్దనుకున్నట్లు సమాచారం. గతంలో మానవవనరుల సంస్థలో క్యాంప్ కార్యాలయం ఉంటుందని ప్రచారం జరగింది. ఈ క్రమంలో కొత్తగా కొన్ని భవనాల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. ఆరువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ ప్లస్ 1 భవనంగా దీనిని నిర్మిస్తున్నారు. మంత్రులు, సీనియర్ అధికారులతో సీఎం అత్యవసర సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా ఈ భవనం రూపుదిద్దుకుంటోంది. జీ ప్లస్ 1 ప్లాన్ లో ఈ భవనం నిర్మిస్తున్నారు. ఇందులో సమావేశపు హాలు, నాలుగు సూట్లు, వంటగది ఉంటుంది. తక్కువ నిర్మాణ వ్యయంలో పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి సూచనల మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ ఈ క్యాంప్ ఆఫీసును నిర్మింపజేస్తున్నారు. వచ్చే 3-4 నెలల్లో క్యాంపు కార్యాలయం సిద్ధమవుతుందని అధికారులు తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జూబ్లీ హిల్స్ లోని తన నివాసం నుంచే విధులు నిర్వర్తిస్తున్నారు. అధికారిక, అనధికారిక సమావేశాలు అక్కడే నిర్వహిస్తున్నారు. సచివాలయంలో అధికారులతో రేవంత్ కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గత కొద్ది రోజులుగా బంజారాహిల్స్ లోని రోడ్ నంబర్ 12లో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఇటీవల రుణమాఫీ పథకంపై అధికారులు, మంత్రులతో సీఎం రివ్యూ చేశారు. సీఎం నివాసానికి కేవలం 2 కి.మీ.ల దూరంలోనే ఉన్నందున, కార్యాలయ సమయాల్లో ట్రాఫిక్ నిలిచిపోవాల్సిన అవసరం ఉండదని ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీని క్యాంపు కార్యాలయానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఇన్‌స్టిట్యూట్‌లో హెలిప్యాడ్ కూడా ఉంది, ఇతర ప్రాంతాల నుంచి నేరుగా అక్కడ దిగాలనుకున్నా అదీ ఉపయోగపడుతుందని సీఎం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇంతకుముందు సిఎంలు ఇన్స్టిట్యూట్‌లో గతంలో అనేక సమీక్ష సమావేశాలు నిర్వహించారని, కోవిడ్ -19 మహమ్మారి సమయంలో, కొత్త సచివాలయం నిర్మాణంలో ఉన్నప్పుడు ఈ భవన సముదాయం కీలక సమావేశాలకు ఉపయోగపడింది. ఈ భవనం పూర్తయితే ఎంసీహెచ్ఆర్డీలో సీఎం క్యాంప్ కార్యాలయం కొనసాగుతుంది..

తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం

సికింద్రాబాద్ జూన్ 13 (ప్రజామంటలు):

శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) తో గురువారం శాసనమండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి తీన్మార్ మల్లన్నకు గ్రీటింగ్స్ చెప్పారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ, సికింద్రాబాద్ గణేశ్ టెంపుల్ మాజీ చైర్మన్ ఎన్.విఠల్, ఎస్.శంకర్, సాయికుమార్, ఎన్. ఆంజనేయులు, సురేశ్, బి. రాము తీన్మార్ మల్లన్న ను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్తమ అర్చక రత్న నేషనల్ అవార్డు ప్రధానం

మహాదేవపూర్ జూన్ 13 (ప్రజామంటలు):

మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ ఎస్సీ కాలనీకి త్రికోవెల శ్రీనివాస్ ఉత్తమ అర్చక రత్న అవార్డు అందుకోవడం జరిగింది. బహుజన సాహిత్య అకాడమీ బిఎస్ఎ 2024 ద్వారా ఆయనకు ఉత్తమ అర్చక రత్న నేషనల్ అవార్డును భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మద్దలపల్లి లో ఉన్నటువంటి ప్రసన్నాంజనేయ ఆలయం లో పూజారిగా, ఆర్ఎంపి వైద్యుడిగా సేవలందిస్తూ పేద కుటుంబాలకు తనకు తోచిన ఆర్థిక సహాయం చేస్తూ కరోనా సమయంలో కూడా ఎన్నో సేవలు చేసినందుకు గాను మహారాష్ట్ర పూణే లోని నెహ్రూ సాంస్కృతిక ఆడిటోరియంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కార్యక్రమంలో అధ్యక్షులు రాధాకృష్ణ చేతుల మీదుగా నేషనల్ అవార్డును అందుకోవడం జరిగింది. శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం జరిగిందని రాష్ట్ర సెలక్షన్ కమిటీ మెంబర్ వంగ కుమారస్వామి తెలిపారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఈ అవార్డు వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ నా తల్లిదండ్రులు, గురువులు ఉన్నతంగా తీర్చి దిద్దారు కాబట్టే ఇంతటి వాడిని అయ్యానని, ఈ అవార్డ్ ను నన్ను కనిపెంచిన బొమ్మాపూర్ గ్రామం మహాదేవపూర్ మండలం స్వర్గస్తులైన కీ.శే. వెంగళయ్య, కీ.శే. వెంకటమ్మ లకు అంకితం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్ రాష్ట్ర, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ వంగ కుమారస్వామి, ఫోక్ సింగర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వెబ్ కౌన్సిలింగ్ అవగాహన సమాచారం

వివరాలకు 9700344777 కు సంప్రదించండి

జగిత్యాల జూన్ 13 (ప్రజామంటలు):

జగిత్యాల దేవిశ్రీ గార్డెన్ లో జూన్ 16 ఆదివారం ఉదయం 9:00 నుండి తెలంగాణ ఎడ్యుకేషన్ ఏక్పో %-% 2024. ఉన్నత విద్య ఐఐటి, నీట్, ఐఐఐటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలు, ప్రైవేట్ అటానమస్ ఇంజనీరింగ్, డిగ్రీ, యుజి,పిజి, ఇతర ఇన్సిట్యూట్స్ ప్రవేశ మార్గ అవకాశాలపై గైడెన్స్, వెబ్ కౌన్సిలింగ్ అవగాహన సమాచారం ఇవ్వబడును. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరు. వివరాలకు 9700344777 నంబరులో సంప్రదించండి.

జగన్నాథ ఆలయంలో తెరుచుకున్న నాలుగు ద్వారాలు

నాలుగు ద్వారాలు తెరిపిస్తామన్న హామీ అమలు - నాలుగు ద్వారాల ద్వారా భక్తులకు అనుమతి

పూరి,జూన్13 (ప్రజామంటలు):

ఎన్నాళ్లుగానో మూసిన తలుపులు తెరుచుకున్నాయి. భక్తుల హృదయాలు పులకరించాయి. దేవదేవుడి దర్శనానికి నాలుగు ద్వారాలు తెరిచారు. ఇన్నాళ్లు ఒక్క ద్వారం గుండానే పూరీ జగన్నాథుడిని దర్శించుకున్న భక్తులు..ఇప్పుడు నాలుగు దిక్కుల నుంచి జగన్నాథుడి దర్శనం చేసుకోవచ్చు. నలు దిక్కుల వ్యాపించిన నారాయణుడిని, నాలుగు ద్వారాల నుంచి వచ్చి భక్తితో నమస్కరించుకోవచ్చు. ఒడిశాలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ.. తన ఎన్నికల హామీని నెరవేర్చుకుంది. తాజాగా గురువారం పూరీ జగన్నాథ స్వామి ఆలయంలోని నాలుగు ద్వారాల నుంచి భక్తులను అనుమతిస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీజేపీ సర్కార్, ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. పూరీ జగన్నాథ ఆలయంలో 4 ప్రవేశ ద్వారాలు ఉన్నాయి. కొవిడ్ టైమ్‌లో అప్పటి ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్, వీటిలో మూడింటిని మూసివేశారు. వాటిని అప్పటినుంచి తెరవలేదు. మూతపడ్డ ప్రవేశ ద్వారాలు.. ఎన్నికల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఎట్టకేలకు ఈ ద్వారాలను బీజేపీ సర్కార్ ఓపెన్ చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒడిశా కొత్త ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, ఆయన మంత్రి వర్గ సహచరులు పూరీ జగన్నాథుడిని దర్శించుకున్నారు. ఇక పూరీ జగన్నాథ ఆలయంలో అభివృద్ధి పనుల కోసం 500 కోట్ల రూపాయలను బ్జడెట్‌లో కేటాయించనుంది ఒడిశా నయా సర్కార్.పూరీలోని జగన్నాథుడి ఆలయానికి నాలుగు దిక్కుల్లో నాలుగు ప్రవేశ ద్వారాలు ఉన్నాయి. తూర్పు దిక్కున ఉండే ద్వారాన్ని? సింహ ద్వారం అంటారు. దీనికి రెండు వైపులా సింహాల విగ్రహాలు ఉంటాయి. ఆలయంలో ప్రవేశించడానికి ఏర్పాటు చేసిన ప్రధాన ద్వారం కూడా ఇదే. ఇది గ్రాండ్ రోడ్డుకు ఎదురుగా ఉంటుంది. సింహాన్ని మోక్షానికి ప్రతీకగా చెబుతారు. ఈ ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించేవారికి మోక్ష ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. ఇదే ద్వారంలో కాశీ విశ్వనాథుడు, గౌడీయ నరసింహ, భాగ్య హనుమాన్ దేవతల విగ్రహాలు కూడా ఇక్కడే కొలువు దీరి ఉంటాయి. ఇక పశ్చిమంలో ఉండే ద్వారాన్ని వ్యాఘ్ర ద్వారం అంటారు. వ్యాఘ్రం అంటే పెద్దపులి. ఈ ద్వారానికి రెండువైపులా పులుల ప్రతిమలు ఉంటాయి. పులిని ధర్మానికి ప్రతీకగా చెబుతారు. ఇక ఉత్తర భాగంలో నుంచి ఆలయంలోకి ప్రవేశించే ద్వారాన్ని .హస్తి ద్వారం అంటారు. దీనికి ఇరువైపులా ఏనుగు విగ్రహాలు కొలువుదీరి ఉంటాయి. ఇక ఆలయానికి దక్షిణ భాగంలో ఉండే ద్వారాన్ని, అశ్వ ద్వారం అంటారు. ఈ ద్వారానికి రెండువైపులా గుర్రాల ప్రతిమలు ఉంటాయి. గుర్రాలను కోరికలకు చిహ్నాలుగా చెబుతారు. ఈ ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించేవాళ్లు కోరికలను వీడాలని చెబుతారు. ఈ నాలుగు ద్వారాలు ధర్మానికి, జ్ఞానానికి, వైరాగ్యానికి, ఐశ్వర్యానికి ప్రతీకలు అని పండితులు చెబుతుంటారు.

అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ

జగిత్యాల జూన్ 13 (ప్రజామంటలు):

పట్టణంలోని 4వ వార్డులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, నియమ నిబంధనల మేరకు జరుగుతున్నాయా లేదా అని తేల్చి అక్రమ నిర్మాణాలు అయితే చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు. జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల దేవిశ్రీ గార్డెన్‌కు సమీపంలోని జగిత్యాల మున్సిపాలిటీలోని వార్డు నెం.4 లో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పక్కదారి పట్టించి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ నిర్మాణాన్ని అనుమతులు తీసుకున్నారా లేదా అనుమతులు లేకుండా చేశారా అనేది విచారణ జరిపించాలని సూచించారు. ఒక వేళ అనుమతి ఉంటే అనుమతి ప్రకారం నిర్మాణమా, అక్రమ నిర్మాణామా తేల్చి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఇంత జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం ఏం చేస్తోందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఏమైనా అక్రమ నిర్మాణంపై విచారణ చేసి సంబంధిత వారిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు పంపిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచించారు.

జిల్లా కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారించాలని ఆందోళన, ధర్నా

జగిత్యాల జూన్ 13 (ప్రజామంటలు):

ఆశా వర్కర్లకు నష్టం కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని, కోరుతూ గురువారం మధ్యాహ్నం 12:00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ధర్నా చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%%. తమకి టార్గెట్ ఇస్తూ పని ఒత్తిడి తీసుకువస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్న పై అధికారులపై చర్యలు చేపట్టాలని, పని భారం తగ్గించే విధంగా జాబ్ చార్జ్ ఉత్తర్వులను ఇవ్వాలని కోరారు. జీతాలు చెల్లించడంలో ఆలస్యం చేయ కుండా ప్రతినిలో రెండవ తారీఖునే జీతాలు అందజేయాలని, ఇవే కాకుండా ఆశ వర్కర్ల ఇతర న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

నీట్ అవకతవకలపై ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో రాస్తారోకో

జమ్మికుంట జూన్ 13 (ప్రజామంటలు):

జమ్మికుంట బస్టాండ్ వద్ద నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలను సవరించాలని రాస్తారోకో నిర్వహించారు. ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షులు వాసాల సుధీర్, ఎన్ఎస్యూఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వేజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆర్ఓబి బ్రిడ్జి వద్ద రాస్తారోకో ధర్నా నిర్వహించారు. పోలీసులు జోక్యం చేసుకొని ధర్నా రాస్తారోకో ను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజద్ మొహమ్మద్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ 2016లో నీట్ అనే పరీక్షను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది ఇది ఎంబీబీఎస్ చదవడం కోరకై ఎంట్రెన్స్ పరీక్షగా నీట్ ను నిర్వహించారు. అందులో ఎన్ టి ఏ అనే సంస్థ నేడు ఈ పరీక్షల ఫలితాల విడుదలలో అవకతవకలు చేస్తూ ఈనెల 14వ తేదీన విడుదల కావలసిన పరీక్ష ఫలితాలను 10 రోజుల ముందుగానే విడుదల చేయడానికి ఇది ముమ్మాటికి స్కామ్ అని తేటతెల్లమైంది. దీనిపై దేశవ్యాప్తంగా ఎన్ఎస్యూఐ మరియు యూత్ కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి భారీ స్థాయిలో పోరాటాలు చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థుల జీవితాలను ఎంబిబిఎస్ సీటును వారు బ్యాంకులలో లోన్లు తీసుకొని వారి బంగారాన్ని సైతం కుదపెట్టి వాళ్ళ పిల్లల భవిష్యత్తును బంగారమయం చేయాలనే ఉద్దేశంతో వారు రెండు సంవత్సరాలు అప్పులు చేసి నీటి కోచింగ్ లకు పంపిన కూడా నేడు ఈ ప్రభుత్వం వారిపై కనీస కనికరం లేకుండా చేస్తుందని నీటి పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, ఫయాజ్, అనిల్, సురేష్ వేణు, శశి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం జూన్ 13 (ప్రజామంటలు):

మృతుడు పొన్నవేణి బాలకిషన్ 39 స%శీ%. రాలు, ఇబ్రహీంపట్నం అనునతడు బుధవారం క%శీ%తి ప్రతాప్ రెడ్డి కి చెందిన వ్యవసాయ భూమిలో గల బావి లో నుండి మోటర్ తీయడానికి కూలి పనికి వెళ్లి, మోటారు తీసి ఒడ్డున పెట్టిన తర్వత కాళ్లకు అంటిన బురదను కడుక్కుందామని బావి అ%శీ%చున నిలబడి కాల్లు కడుక్కుంటుండగా మృతుడు ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి నీటిలో మునిగి సాయంత్రం మరణించినాడు అని, ఆ సమయంలో మృతుడు మద్యం సేవించి ఉన్నాడనీ మృతుడి బార్య పొన్నవేణి లక్ష్మి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపినారు.

రామోజీరావు కు ప్రెస్ క్లబ్ ఘన నివాళి

మహాదేవపూర్ జూన్ 13 (ప్రజామంటలు):

మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తుడిచర్ల దుర్గయ్య ఆధ్వర్యంలో గురువారం స్వర్గీయ రామోజీ రావు సంస్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామోజీ రావు చిత్రపటానికి ఎంపీపీ బన్సోడ రాణి భాయి, జడ్పీటీసీ గుడాల అరుణ, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, పాత్రికేయులు, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు మాట్లాడుతూ.... ఆయన చేసిన సేవలను కొనియాడారు. రామోజీ రావు అకాల మృతి మీడియా రంగానికి, చిత్ర పరిశ్రమకు తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎస్.టీ.ఓ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోట సమ్మయ్య, దొడ్ల అశోక్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రీ (దుర్గ) సత్సంగ్ "ప్రథమ వార్షికోత్సవ వేడుకలు"

జగిత్యాల జూన్ 13 (ప్రజామంటలు):

శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రీ (దుర్గ) సత్సంగ్ ప్రథమ వార్షికోత్సవం జూన్ 14 శు క్రవారం సాయంత్రం 6:00 గంటల నుండి ప్రథమ "వార్షికోత్సవ వేడుకలు" లలితా సహస్రనామాలు భజన (సత్సంఘ్) " పాల్తేపు చంద్రశేఖర శర్మ" ఆధ్వర్యంలో నిర్వహించబడును 8-15 ని.లకు అమ్మవారికి పంచ హారతులు, అనంతరం అమ్మవారి ప్రసాదంగా మాతలకు గాజులు, కుంకుమ ఇవ్వబడును. కావున మాతలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని మనవి. తదుపరి భక్తులకు అల్పాహారం కలదని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం, పద్మశాలి సేవా సంఘం జగిత్యాల వారు ఒక ప్రకటన లో తెలియజేశారు.

జగిత్యాల పట్టణం నూకపల్లి లో డబల్ బెడ్ రూం ఇండ్లు, కేసీఆర్ నగర్ కాలనీల ప్రజల ఆధ్వర్యంలో జరుగుతున్న పోచమ్మ బోనాల జాతర కార్యక్రమానికి హాజరై పోచమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్.

ఇంటి గొడవలతో వివాహిత మిస్సింగ్

సికింద్రాబాద్ జూన్ 13 (ప్రజామంటలు):

చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వివాహిత మహిళ మిస్సింగ్ అయింది. ఎస్.ఐ. జ్ఞానేశ్వర్ కథనం ప్రకారం...చిలకలగూడ రైల్వే క్వార్టర్ లో రైల్వే ఉద్యోగి బోయ శ్రీనివాసులు భార్య సుగుణ (38) దంపతులు నివాసం ఉంటున్నారు. చిన్న కారణంతో భర్తతో గొడవ పడిన సుగుణ ఈనెల 12న ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్ళిపోయింది. సుగుణ తన వెంట మొబైల్ కూడ తీసుకెళ్ళలేదు. భర్త తనకు తెలిసిన అన్ని చోట్ల వెతికినప్పటికి భార్య ఆచూకీ లభించలేదు. దాంతో గురువారం చిలకలగూడ పీఎస్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫొటోలోని మహిళను గుర్తు పట్టిన వారు పీఎస్ లో సమాచారం ఇవ్వాలని ఎస్.ఐ. సూచించారు.

డయగ్నోస్టిక్ సెంటర్లో 112 రకాల ఉచిత పరీక్షలు వినియోగించుకోవాలి

జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

జగిత్యాల జూన్ 13 (ప్రజామంటలు): ప్రస్తుతము జిల్లాలోని టీ హబ్ తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్లో 112 రకాల పరీక్షలు ఉచితంగా చేయ డం జరుగుతుందని డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్ లో 112 రకాల సేవలు పూర్తిగా ఉచితమని పరీక్షలు అవసరమైనప్పుడు జిల్లా ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇందులో అవసరమైన పరీక్షల నిమిత్తము వారి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గాని పట్టణ ఆరోగ్య కేంద్రాలలో గాని, బస్తీ దవాఖానలో వెళ్లినచో, రక్త నమూనాలను అక్కడ సిబ్బంది సేకరించి జిల్లా కేంద్రంలోని టీ హబ్ సెంటర్ కి పంపించి పరీక్షలు చేయించి, 24 గంటల్లోపుగా ఫలితాలను సంబంధించిన వ్యక్తి సెల్ ఫోన్ కు పంపడం జరుగుతుందని వివరించారు. ఈ పరీక్షలు అత్యంత నాణ్యమైనవని, ప్రభుత్వం సమకూర్చిన అత్యంత ఖరీదైన, నాణ్యమైన యంత్రాలచే చేయడం జరుగుతుంది అని తెలిపారు. అవసరమైనచో వారి రిపోర్ట్ లను సంబంధిత ఆరోగ్య కేంద్రంలోకి వెళ్లి ప్రింట్ కాపీ పొందవచ్చు అని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. శ్రీనివాస్ ఈ సందర్భంలో తెలిపారు. ప్రస్తుతం జగిత్యాల జిల్లా టీ హబ్ అందించే సేవలో రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో ఉందని ఇందుకు సహకరించిన టీ హబ్ సిబ్బందికి మరియు మైక్రోబయాలజిస్ట్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సమావేశ కార్యక్రమంలో ఇన్చార్జ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సమీయొద్దీన్, డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్ సౌజన్య, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా అధికారి స్వామి, డెమో తులసి రమణ, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ, భూమేశ్వర్, సాగర్ రావు, వంశీకృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల వినియోగించుకొని విద్యాభ్యాసం చేయాలి

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

మల్యాల/ కొడిమ్యాల జూన్ 13 (ప్రజామంటలు):

విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యాభ్యాసం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. గురువారం కొడిమ్యాల, మల్యాల మండల కేంద్రాలలో జరిగిన బడి బాట కార్యక్రమంలో భాగంగా ఏక రూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలను చొప్పదండి ఎమ్మెల్యే తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%%. మహిళా సాధికారత భాగంగా అమ్మ ఆదర్శ కమిటీలకు పాఠశాలల్లో కనీస మాలిక సదుపాయాలు, విద్యుత్, త్రాగునీరు, పెద్ద, చిన్న మరమ్మత్తుల పనులను కమిటీలకు అప్పగించడం ముఖ్యమంత్రి ఆలోచనా విధానం లు అనుగుణంగా జరిగిందని తెలిపారు. ఆయా పనులను కమిటీలు పర్యవేక్షించాలని అన్నారు. మహిళల భాగస్వామ్యంతో అప్పగించిన పనులు సక్రమంగా చేస్తాయని తెలిపారు. అందుకు నిదర్శనం కేవలం 20 రోజుల్లోనే మహిళా సంఘాల సభ్యులు పాఠశాలల పిల్లలకు యూనిఫాం లు కట్టించడం జరిగాయని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 591 పాఠశాలల్లో రు. 43.45 కోట్లతో పనులు చేపట్టడం జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతున్నదని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని , భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. అవసరం మేరకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. దేవుడి తరువాత తలరాత మార్చే శక్తి కేవలం ఉపాధ్యాయులపై వుందని తెలిపారు. వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉందని, ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన చేసి విద్యార్థులను మంచి పౌరులుగా, ఉత్తములుగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 2 వేల కోట్లు నిధులను కేటాయించారని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం లో మొదటి స్థానంలో జిల్లాను నెలకొల్పాలని అన్నారు. స్వంత పిల్లల్లాగ విద్యార్థులను చూసుకోవాలని అన్నారు. చొప్పదండి నియోజక వర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దాలని అన్నారు. ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. కార్యక్రమం మొదట్లో రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలను ఎమ్మెల్యే, కలెక్టర్ లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డిఆర్ డిఓ సంపత్ రావు, డిపిఓ దేవరాజ్, డీఈవో జగన్ మోహన్ రెడ్డి, మండలాల ప్రజా ప్రతినిధులు, పాఠశాలల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాలలో కమిటీలు, స్వయం సహాయక బృందాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గుమ్లాపూర్ లో రైతు సదస్సు

చొప్పదండి జూన్ 13 (ప్రజామంటలు):

మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో జరిగిన రైతు సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ చిలుక రవీందర్ మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం సుమారు రెండు నెలలలోపు రుణ మాఫీ చేస్తుందని దానికి సంధించిన లబ్ధి దారుల ఎంపిక కూడా త్వరలోనే జరుగుతుంది అని రైతులకు శుభవార్త ను అందిస్తూ రైతులు వ్యవసాయంలో పద్ధతులను కాలానుగుణంగా మార్పులతో మార్చి వ్యవసాయం చేస్తే లాభసాటి వ్యవసాయంగా మార్చవచ్చు. లాభసాటి వ్యవసాయం అంటే పంటల మార్పిడి, పండ్ల తోటలు కానీ కూరగాయల తోటలు కానీ వాణిజ్య పంటలు కానీ వ్యవసాయం చేస్తే రైతులకి చాలా లాభదాయకంగా ఉంటుంది. వ్యవసాయం లోనే సాయం వుంది. సాయం చేసే రైతుకి కష్టాలు కలిగిస్తే నష్ట పోయేది వారే. త్వరలోనే రైతు బంధు లాంటి పథకాలు కూడా మళ్లీ లబ్ధి పొందబోతున్నారు. రైతులకు నకిలీ మందులు కానీ నకిలీ విత్తనాలు కానీ ఎవరైనా వ్యాపారులు అమ్మిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు అందరూ సుఖసంతోషాలతో, సౌభాగ్యాలతో మంచి పాడి పంటలతో అభివృద్ధి లోకి రావాలని మనసారా కొరినారు. ఈ కార్యక్రమంలో ఏడీ రామారావు, ఏఓ వంశీ కృష్ణ, ఏఈఓ సుమాంజలి, ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, మరియు గ్రామ రైతులు మొదలగు వారు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని 80 సం.ల వృద్ధుడు ఆత్మహత్య

గొల్లపల్లి జూన్ 13 (ప్రజామంటలు):

గొల్లపల్లి మండలము భీమ్ రాజుపల్లి గ్రామానికి చెందిన సామల హనుమంతు సం 80. గత ఆరు సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ అతని భార్య గతంలో మరణించినందువలన జీవితంపై విరక్తి చెంది గురువారం మధ్యాహ్నం సమయంలో మృతుడు తన వ్యవసాయ భూమిలో వేప చెట్టుకు ఉరివేసుకొని మరణించినట్లు అతని కొడుకు సామల రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

సంపాదకీయం

ఆదాయం పెరగాలంటే... కిలోబియ్యం పోవాల్సిందే

తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం గుదిబండగా మారింది. ఆదాయ మార్గాలపై అధ్యయనం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు ఈ గుదిబండ పథకాన్ని మాత్రం కదిలించడం లేదు. కొత్తగా రేషన్ కార్డులు ఇసతామంటున్న పాలకులు ముందుగా పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించాలి. వారికి మాత్రమే రేషన్ కార్డులు ఇవ్వాలి. కేవలం బియయం కార్డులు మాత్రమే ఇవ్వాలి. ఎపిలో అధికారం చేపట్టిన సిఎం చంద్రబాబు ప్రక్షాళన ఈ దిశగా మొదలు పెడితే మంచిది. ఇబ్బడిముబ్బడిగా పెన్షన్లు, రేషన్ కార్డులు, కిలో రూపాయి బియ్యం పథకాలను సమీక్షించకుంటే గుదిబండగా మారి, ప్రజల ఆదాయాన్ని కొల్లగొడుతాయి. పేదలకు పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆరామారావు కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు. దాదాపు 41 ఏళ్ల కిందటి మాట. కానీ ఇప్పుడు అదే బియ్యం ధర 40 నుంచి 50కిచేరింది. కానీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కిలో రూపాయకే బియ్యం ఇస్తున్నారు. ఈ బియ్యాన్ని అమ్ముకోవడం, వ్యాపారంచేసుకోవడం అన్నది జరుగు తోంది. చాలామంది హోటళ్లకు అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దాదాపు 20రూపాయలకు పైగానే సబ్సిడీ ఇస్తోంది. ఇలా ఖర్చుతో కూడుకున్న పథకం అమలు చేయడం ఎంతవరకు న్యాయం. ప్రజల డబ్బును ఇలా అధికారికంగా దుర్వినయోగం చేయడం సరికాదు. ఖచ్చితంగా సమీక్షించాల్సిన పథకాల్లో కిలో రూపాయి బియ్యం పథకం ముందు వరసలో ఉంటుంది. చంద్రబాబు మాత్రమే దీనిని తొలుత సమీక్షించి నిర్ణయం తీసుకోగలరు. కొత్తిమీర పది, ఉల్లిగడ్డలు 50కి చేరిన తరుణంలో ఇంకా కిలో రూఆయికే బియ్యం ఇస్తామంటే కుదరదు. ఇది ప్రజలను వంచించడం తప్ప మరోటి కాదు. గతంలో ఇదే పథకాన్ని సమీక్షించి కిలో 5 రూపాయలు చేసిన ఘనత చంద్రబాబుది. ఉమ్మడి ఎపిలో ఆయన దీనిని సమీక్షించి, ప్రజాభిప్రాయంతో 5 రూపాయలకు కిలో బియ్యం చేశారు. కానీ కిరణ్ కుమార్ రెడ్డి సిఎం అయ్యాక దీనిని కిలో రూపాయి బియ్యంగా మార్చి దివాళా పథకంగా చేశారు. ప్రజల డబ్బును దుబారా చేస్తున్న ఈ పథకం విధానాన్ని విధిగా సమీక్షించాలి. పక్కదారి పడుతున్న పథకంపై కన్నేయాల్సిందే. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించ కుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. నిరుపేదల కడుపు నింపడానికి పంపిణీ చేయాల్సిన రాయితీ బియ్యం యథేచ్ఛగా నల్ల బజారుకు తరలి అక్రమార్కుల పరం అవుతోంది. సిబ్బంది కొరత, కొరవడిన తనిఖీలకు ప్రజల అమాయకత్వం జత కలవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. బియ్యం అక్రమ రవాణా చేయడం నిత్యకృత్యంగా మారినా అరికట్టాల్సిన అధికారులు చేష్టలుడిగి ప్రేక్షక పాత్రకు పరిమితమవుతున్నారు. రేషన్ దుకాణాల సమయపాలనకు తిలోదకాలు ఇవ్వడం,నిత్యావసర సరకులు వచ్చినా రాలేదని గద్దించడం, కార్డులను డీలర్లు తమ వద్దే ఉంచుకొని బియ్యాన్ని స్వాహా చేస్తూ రాష్ట్రాలను దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అమాయక ప్రజలు చేసేది లేక ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాటి ముఖ్యంత్రి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు బియ్యం అందచేయాలన్న లక్ష్యంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు చేశారు. ఆనాడది సంచలన నిర్ణయంగా నిలిచింది. ఆ తరవాత చంద్రబాబు సిఎం అయ్యాక దానిని ఐదు రూపాయలకు పెంచారు. దీంతో కొంత దుబారా తగ్గిందనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిక మళ్లీ కిలో రెండు రూపాయలకు చేశారు. ఇలా చేయడం వల్ల కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు దాగి ఉన్నాయి. దీనిని కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ కిలో రూపాయికే మార్చడం ద్వారా అక్రమాలకు తెరలేపారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం వల్ల ఏదో ఘనకార్యం చేశామని గొప్పగా ప్రకటించుకున్నారు. రూపాయికి కొత్తిమీర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. బియ్యం పథకంపై ఆజమాయిషీ లేకపోవడం వల్ల చౌక బియ్యాన్ని తినడానికి బదులు అమ్ముకోవడానికే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇది కొందరికి వనరుగా, మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. ఈ బియ్యంతో హోటళ్లలో టిఫిన్లు తయారవు తున్నాయి. అలాగే సరిహద్దులు దాటి సన్నబియ్యంగా మారుతున్నాయి. పాలకుల దూరాలోచన లేని కారణంగా ఈ బియ్యం కేవలం వ్యాపార దృక్పథంతో సాగుతున్నాయి.

తెలంగాణ జిల్లాలకు మహారాష్ట్ర అతి సమీపంలో ఉండటం, అక్కడ బియ్యం ధర అధికంగా ఉండటంతో పేదల ఆకలి తీర్చాల్సిన రాయితీ బియ్యాన్ని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. రైళ్లలో అక్రమ రవాణా జరుగుతున్నా, బియ్యాన్ని పోలీసులు పట్టుకోవడం నిత్యం జరుగుతున్నా అవకతవకలకు అడ్డుకట్ట పడడం లేదు. దీనిపై సమీక్షించి కఠినంగా వ్యవహరించడంతో పాటు కిలో రూపాయిని కనీసం ఐదు రూపాయలకు పెంచాల్సిన అవసరం ఉంది. ఈ మొత్తాన్ని రైతుల కు మద్దతు ధరలకు కేటాయిస్తే మరీ మంచిది. వేలకోట్లు దండగమారి పథకానికి ఖర్చు చేస్తున్నారు. వేలకోట్లు ఈ పథకం కోసం ఖర్చవుతున్నా మళ్లీ సమీక్ష చేయలేక పోతున్నారు. ఎక్కడ ఓట్లు పోతాయో అన్న అభయం వెన్నాడుతున్నట్లుగా ఉంది. రేషన్ కార్డులు తగ్గించడమంటే పేదవారికి బియ్యం దక్కకుండా అడ్డుకోవడం కాదు. రేషన్ బియ్యం తినే ప్రతిఒక్కరికీ బియ్యం అందిస్తాం అంటూ ప్రజలు కట్టే పన్నులకు పాతరేస్తున్నారు. చౌకధరలకు తీసుకుని బయట అమ్ముకునే వారిని గుర్తించి తొలగించడం లేదు. కార్డులు తగ్గించకున్నా అక్రమాలపై దృష్టి పెట్టడం లేదు. పేదలకు బియ్యం అందించాలన్న సదుద్దేశ్యాన్ని ఎవరూ కాదనలేరు. కానీ రూపాయికే ఇవ్వాలనుకోవడం, అలా ఇచ్చిన బియ్యం అక్రమంగా తరలకుండా కఠినంగా చర్య తీసుకోకపోవమే ఆక్షేపణీయం. అందుకే ఆదాయవనరులపై దృష్టి పెట్టేముందు..దీనిని సమీక్షించి దుబారా అరికట్టగలిగితే ఆదాయం కిందనే చూడవచ్చు.

కవిత్వం

ఉత్కంఠ..

ఉత్కంఠ.. ఉత్కంఠ ..
ప్రతిచోట ఉత్కంఠ
గెలుపు ధీమాతో
డాంభికాలు పలుకుతూ..
మనసులో
భయపడుతూ...
ఎండ వేడిమిటి తట్టుకోలేక
చల్లని ప్రాంతాలకు
వెళ్లిన అభ్యర్థులు..
ఫలితాలు ఎలా
ఉంటాయో
ఏమవుతాయో అనే
ఆందోళన..
సర్వేల మాయా
జాలంలో పడి
అనుకూలంగా
ఉన్న సర్వేలను
చూసుకుంటూ
మురిసిపోతున్న
అభ్యర్థులు...
ఏ నలుగురు ఒక చోట
చేరిన
రాబోయే ఫలితాల
గురించే...
ఈ పార్టీ గెలుస్తుంది
లేదా ఆ పార్టీ గెలుస్తుంది
అనే
పందెం రాయుళ్ల
పందేల జోరు...
పందేం జోలికి వెళ్లి ఉన్న
డబ్బులు పోగొట్టుకోకండి!
గెలుపు ఓటములు
సహజం
ప్రతి ఒక్కరూ వాటిని
సమానంగా స్వీకరించాలి!
గెలిచినవారు ఓడిన వారిని
హేళన చేయడం
రెచ్చగొట్టడం వంటివి
చేయకూడదు!
ఓడినవారు అసూయతో
గెలిచిన వారితో
గొడవలకు దిగటం వంటివి
మంచిది కాదు!
క్షణికావేశాలకు పోయి మీ
ఇంట్లో
మీ మీద ఆధారపడ్డ వారికి
అన్యాయం చేయకండి
ఏం జరిగినా మన మంచికే
అనుకుంటే అంతకు
మించిన ఆనందం మరి
ఇంకేముంటుంది?

– ఏడుకొండలు కళ్ళేపల్లి,
మచిలీపట్నం.
9490832338

మారని స్వభావం

కనక గిరి అడవిలో ఒక కుంటి నక్క, గుడ్డి తోడేలు ఉండేవి. అవి రెండు మంచి స్నేహితులు. అయితే నక్క పరుగెత్త లేకపోవడం, తోడేలుకు కనుచూపు లేకపోవడంతో అవి ప్రతిరోజు తమ ఆహారం కొరకు ఎన్నో ఇబ్బందులు పడేవి. అందుకే ఏదో ఒక ఉపాయం ఆలోచిస్తూ చిన్న చిన్న జంతువులను ఎలాగో ఒకలాగ మోసం చేసి తమ ఆకలి తీర్చుకునేవి.

ఒకరోజు కుంటి నక్క, గుడ్డి తోడేలు అడవిలో ఆహారం కొరకు వెతుకుతూ వెళుతున్నాయి. గత రెండు రోజులుగా ఆహారం దొరకకపోవడంతో కడుపు నకనకలాడుతున్నది. ఏదో చిన్నా చితకా జంతువు దొరకక పోతుందా అని గంపెడాశతో ఉన్నాయి. ఇంతలో అటునుండి ఒక కుందేలు పిల్ల ఎగురుతూ, దుముకుతూ పరుగెడుతూ వెళ్లడాన్ని కుంటి నక్క చూసింది. వెంటనే గుడ్డి తోడేలకు కుందేలు పిల్ల గురించి చెప్పింది. కుందేలు పిల్లను ఎలాగైనా చంపి తినాలని అవి రెండు నిర్ణయించాయి.

వెంటనే " కుందేలు పిల్లా .....కుందేలు పిల్లా " అంటూ గుడ్డి తోడేలు గట్టిగా అరిచింది. అరుపులు విన్న కుందేలు పిల్ల వెనక్కి మళ్లి చూసింది. అక్కడ నక్క, తోడేలు ఉండడాన్ని గమనించింది. వీటికి దొరికితే బతకడం కష్టమే అనుకున్నది. అందుకే ఆగకుండా పరిగెత్తే ప్రయత్నం చేసింది. ఇది చూసిన నక్క, కుందేలు పిల్లతో " ఓ కుందేలు పిల్ల! ఓ కుందేలు పిల్ల! నీవు మమ్మల్ని చూసి భయపడి పారిపోతున్నావు. కానీ ఒక్కసారి ఇటు చూడు. తోడేలా పుట్టు గుడ్డిది. నేనా కుంటి దాన్ని. ఇక నిన్ను పట్టుకోనే స్థోమత మాకు ఉందా. ఏ జన్మలో ఏం పాపం చేశామో..... ఈ జన్మలో ఇలా అంగవైకల్యంతో బాధపడుతున్నాం. అందుకే మేము మాంసాహారము ముట్టడం ఎప్పుడో మానేశాము" అన్నది గుడ్డి తోడేలు. కుంటి నక్క కూడా అవునన్నట్టు తల ఊపింది. ఇప్పటికైనా మమ్మల్ని నమ్మి ఒకసారి ఆగి మాతో స్నేహం చేయవా అని నక్క నసిగింది. పాపం ఇదంతా నిజమే అనుకొని వాటి దగ్గరికి వచ్చింది కుందేలు పిల్ల. నక్క, తోడేలు పరిస్థితిని చూసి జాలిపడింది. సరే ఈరోజు నుంచి మనం ముగ్గురం స్నేహితులం. కలిసి మెలిసి ఉందామని కుందేలు అన్నది. నక్క, తోడేలు కూడా సరేనన్నాయి. కుందేలు పిల్లను బోల్తా కొట్టించినందుకు అవి రెండు సంతోషంగా ఉన్నాయి. ఎప్పటి మాదిరిగానే కుందేలుని కూడా అక్కడికి కొంత దూరంలో ఉన్న పెద్ద బండ రాళ్లు, పొదలచాటుకు తీసుకెళ్లి చంపి తినాలని భావించాయి.

కుందేలు పిల్లతో నక్క, తోడేలు కొద్దిసేపు సరదాగా ఆడుకున్నాయి. ఆ తర్వాత కొద్దిసేపు విశ్రాంతి తీసుకుందామని ఆ పెద్ద బండరాళ్లు, పొదలవైపుకు కుందేలును తీసుకెళ్లాయి. కుందేలు కూడా వాటిని నమ్మి అమాయకంగా వెళ్ళింది. కుందేలు పిల్ల ఆ పొదలను, బండరాళ్ల చుట్టుపక్కలను చూస్తున్నప్పుడు అక్కడ కొన్ని చిన్న చిన్న జంతువుల కళేబరాలు కనబడ్డాయి. కుందేలుకు ఎందుకో కుంటి నక్క, గుడ్డి తోడేలు పై కొంత అనుమానం మొదలైంది. ఇవి రెండు నన్ను కూడా ఏ మార్చి చంపి తినే అవకాశం ఉన్నదని గ్రహించింది. అందుకే వాటినుండి తప్పించుకోవడానికి ఒక ఉపాయం ఆలోచించింది. ఇంతలో కుంటి నక్క ఆహారం కొరకు అంటూ మెల్లి మెల్లి గా నడిచి వెళ్తున్నట్టు నటిస్తున్నది.

ఇదే అదనుగా భావించిన కుందేలు పిల్ల " నాకు చాలా దాహం వేస్తున్నది " అని గుడ్డి తోడేలుతో అన్నది. ఏం పర్వాలేదు నక్క బావ మనకు ఆహారంతో పాటు దగ్గరలో ఉన్న చెరువు నుంచి నీళ్లు తీసుకువస్తుంది అన్నది గుడ్డి తోడేలు. కానీ నేనే చెరువులోకి వెళ్లి నీళ్లు తాగి వస్తాను అన్నది కుందేలు పిల్ల. తోడేలు ను నీవు ఇక్కడే కూర్చో అన్నది కుందేలు. తోడేలు సరే అన్నది. అప్పుడు కుందేలు పిల్ల మెల్లగా నీళ్ల కొరకు చెరువు వైపు వెళ్తున్నట్టు నటిస్తూ ఒక్కసారిగా పరుగు లంఘించుకున్నది. ఎంతసేపటికి కుందేలు పిల్ల రాకపోయేటప్పటికి తోడేలుకు అనుమానం కలిగి "కుందేలు పిల్ల.... కుందేలు పిల్ల....." అని పిలిచింది. అరుపులు విన్న కుంటి నక్క వెనక్కి వచ్చి ఏమైంది అని అడిగింది. కుందేలు పిల్ల నీళ్లు తాగడానికని వెళ్లి ఇంకా తిరిగి రాలేదు అన్నది. ఇంతలో దూరంలో ఉన్న కుందేలు పిల్ల " నాకు మీ మోసం అర్థమైంది. మీరు కుంటి, గుడ్డి అయినప్పటికీ మీ యొక్క మోసకారి స్వభావం అలాగే ఉంది. అందుకే మా అమ్మ ఎప్పుడూ చెప్పేది. నక్క, తోడేళ్లను నమ్మ వద్దని. అందుకే మీతో స్నేహం వద్దు....ఏం వద్దు. నేను పారిపోతున్నాను " అంటూ కుందేలు మరింత వేగంగా అడవిలోకి పారిపోయి తనను తాను రక్షించు కున్నది. ఇక చేసేదేమీ లేక కుంటి నక్క, గుడ్డి తోడేలు నిరాశతో నిట్టూర్చాయి.

పోరెడ్డి అశోక్
ఆదిలాబాద్,
8364916403.

తిరుమల నుంచి పాలనా ప్రక్షాళన

తిరుమలను ఐదేళ్లలో భ్రష్టు పట్టించారు
ఎపిని నంబర్‌వన్‌గా తీర్చి దిద్దుతా
తెలుగు రాష్ట్రాలకు పెద్దన్నగా ఉంటా
ఇరు రాష్ట్రాల అభివృద్ధికి సహకరిస్తా
సంపదను సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యం
శ్రీవారిని కుటుంబసమేతంగా దర్శించుకున్న సిఎం చంద్రబాబు

తిరుమల,జూన్ 13 (ప్రజామంటలు):

టిటిడి నుంచే పాలనా ప్రక్షాళన చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శ్రీవారి సమక్షంలో చెబుతున్నా.. నేను 5కోట్ల ప్రజల మనిషిని. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ 5 ఏళ్ళు ఎంతో ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. రాష్ట్రంలో ఇకపై పరదాలు, నియంత్రణ వుండదు. నేటి నుంచి ప్రజా

పాలన ప్రారంభం అయ్యింది. గత 5ఏళ్లలో జరిగిన నష్టం అపారం. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది. 2047 నాటి భారత్ ప్రపంచంలోనే మొదటి రెండు స్థానాల్లోకి వస్తుంది. 2047 విజన్‌తో ముందుకు వెళ్తానిని ప్రకటించారు. ఏపీ దేశంలోనే నెంబర్ 1న రాష్ట్రంగా ఉండాలి. తెలంగాణ అభివృద్ధి చెందాలి. తెలుగు రాష్ట్రాలకు పెద్దగా రెంటికీ మంచి జరిగేలా చూస్తానని అన్నారు. గురువారం ఉదయం చంద్రబాబు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశుని దర్శనం అనంతరం మీడియా తో మాట్లాడిన ఆయన.. శ్రీవారి ఆశీస్సుల కారణంగానే తమ కూటమి విజయం సాధించిందన్నారు. రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారని.. 93 శాతం స్ట్రైక్ రేట్ గతంలో ఎప్పుడూ రాలేదన్నారు.తన ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు.. కేంద్ర మంత్రులు, పలువురు ప్రముఖులు హాజరయ్యా రన్నారు. తాను ఏ కార్యం చెయ్యాలన్నా ముందుగా తన కుల దైవమైన వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతానని చంద్రబాబు చెప్పుకొచ్చారు. 2003లో స్వామి వారికి వస్త్రాలు సమర్పించేందుకు వచ్చే సమయంలో నాపై క్లైమోర్ మైన్‌లతో దాడి చేశారు. ఆ దాడిని చూస్తే ఎవరు బ్రతకరు. కానీ శ్రీవారి ఆశీస్సులతో బయటపడ్డాను. దేవాన్స్ పుట్టినరోజు నాడు శ్రీవారి అన్నదానానికి ప్రతి ఏటా విరాళం ఇస్తున్నాం. నేను ప్రతి రోజు గంటల తరబడి పూజలను చెయ్యను. ఒక్క నిమిషం మాత్రమే ధ్యానం చేస్తాను. శ్రీవారిని ఒక్కటే కోరుకుంటా. రాష్ట్ర ప్రజలు బాగుండాలి. దేశం అభివృద్ధి చెందాలి. సంపదను సృష్టించి పేద ప్రజలకు పంచే అవకాశం ఇవ్వాలని కోరుకుంటానని అన్నారు. హైదరాబాద్‌ని 1.0 విజన్‌తో అభివృద్ధి చేశాను. అప్పుడు చేసిన అభివృద్ధిని చూసి ప్రపంచంలోని దేశాధినేతలు హైదరాబాద్‌కి వచ్చారు. భారతదేశంలోని కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. నేను జైలులో ఉన్నప్పుడు నన్ను ఆదుకున్నది కుటుంబ వ్యవస్థనే. తిరువళ్ళ శనివారాల్లో ఉపవాసం వుండి స్వామి వారికీ పూజలు చేస్తాం. స్వామి వారి దర్శనానికి వచ్చే వాళ్ళు మళ్ళీ మళ్ళీ వచ్చి స్వామి వారిని దర్శించుకుంటుంటారు. మన రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించే విధంగా ముందుకు వెళ్తాం.' అని చంద్రబాబు చెప్పారు. పేదరికంలేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తా. ఆర్థిక అసమానతలు లేని విదంగా చర్యలు చేపడుతాం. టీటీడీతోనే ప్రక్షాళన ప్రారంభం అవ్వాలి. నా పర్యటనలోనూ పరదాలు కడుతున్నారు. టీటీడీలో పెద్ద ఎత్తున్న అవకతవకలు జరిగాయి. జనాలనూ నా దగ్గరకు రానివ్వకుండా కర్ఫ్యు వాతావరణం సృష్టించారు. నా కుటుంబానికి నేను ఏమి ఇవ్వాల్సిన అవసరం లేదు. 30 ఏళ్ల క్రితమే వాళ్ళకి వ్యాపారం పెట్టించా. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలని పిలుపునిచ్చా.. నా పిలుపు మేరకు ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. దురదృష్టం వల్ల అమరావతి, పోలవరం పడకేసింది. ఈ రెండింటిని అభివృద్ధి చెయ్యాలి. తిరుమల ఒక పవిత్రమైన దివ్య క్షేత్రం. తిరుమలని అపవిత్రం చెయ్యడం భావ్యం కాదు. వైకుంఠం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడం మంచి అనుభూతిని ఇస్తుంది. తిరుమలని ప్రక్షాళన చేస్తా. దేశం గర్వపడేలా ప్రక్షాళన జరుగుతుందన్నారు. తిరుమలని దరిద్రపు ప్రాంతంగా తయారు చేశారు. గత ఐదేళ్లలో తిరుమలలో వీరు చెయ్యని అరాచకం లేదు. తిరుమల కొండపై అపచారం చేసిన వాళ్ళు ఈ జన్మలోనే శిక్ష అనుభవిస్తారు. మంచిని ప్రోత్సహిస్తా.. రౌడీయిజాన్ని అణచి వేస్తా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలో తిరుమలలో అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, ఔషధ మొక్కలను పెంచి అభివృద్ధి చేశామని అన్నారు. తిరుమలకు వస్తే ఆరోగ్యం పెరగాలి అన్నదే తన సంకల్పం అన్నారు.